క్లుప్తంగా

వైష్ణవికి బంగారు పతకాలు



నెల్లూరు (టౌన్) : నగరానికి చెందిన వావింటపర్తి వైష్ణవికి అనంతపురంలోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీలో బీటెక్‌లో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్‌లో రెండు బంగారు పతకాలు సాధించింది. ఈ క్రమంలో వర్సిటీలో జరిగిన స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్‌నజీర్ చేతుల మీదుగా వైష్ణవికి బంగారు పతకాన్ని అందజేశారు.

ముగిసిన వేసవి పాఠశాల



నెల్లూరు(బృందావనం) : మూలాపేట బట్వాడిపాళెంలోని ది సెంటినరి తెలుగు బాప్టిస్టు చర్చిలో చిల్డ్రన్స్ గాస్పెల్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి విరామ పాఠశాల ముగింపు శనివారం ఘనంగా నిర్వహించారు. సంఘ కాపరి రెవరెండ్ హరిపాల్, కార్యదర్శి ఎం.పాల్సన్, సండే స్కూల్ సూపరింటెండెంట్ ఎస్.సులోచనమ్మ పాల్గొన్నారు.

విజయవంతంగా బ్రహ్మోత్సవాలు

నెల్లూరు సిటీ : నరసింహకొండలోని వేదగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించామని, ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఉత్సవ కమిటీ చైర్మన్ ఇందుపూరు అచ్యుత్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. నరసింహకొండ ఆలయం వద్ద శనివారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు లక్షల మంది భక్తులు బ్రహ్మోత్సవాలకు వచ్చారన్నారు. ఈఓ గోపి, అర్చకులు భాస్కరాచార్యులు, మాధవగిరి, కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మె వాయిదా

నెల్లూరు(వీఆర్సీసెంటర్) : ఈనెల 20న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను వాయిదా వేసినట్లు పలు కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్‌కుమార్, ఐఎఫ్‌టీయూ నాయకుడు రాంబాబు మాట్లాడుతూ సమ్మెను జూలై 9వ తేదీకి వాయిదా వేసినట్లు వివరించారు. అయితే 20న జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో నిరసన ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. నగరంలోని గాంధీ బొమ్మ సెంటర్ నుంచి ఆర్టీసీ బస్టాండ్‌వరకు కార్మిక సంఘాలతో కలిసి ర్యాలీ ఉంటుందన్నారు. వివిధ సంఘాల నాయకులు నాగేశ్వరరావు, శంకర్‌కిశోర్, యానాదయ్య పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

నెల్లూరు(వీఆర్సీసెంటర్) : ఎన్నికల సమయంలో వడ్డెర సంఘీయులకు కూటమి నేతలు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆ సంఘ రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్ డిమాండ్ చేశారు. నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో ఏపీ వడ్డెర వృత్తిదారుల సంఘం జిల్లా మొదటి మహాసభలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా వెంకటేష్, వెంకటేశ్వర్లు, కోశాధికారిగా నాగార్జున, గౌరవాధ్యక్షుడిగా సీతారామయ్య, గౌరవ సలహాదారుగా రామ్‌ప్రసాద్, ఉపాధ్యక్షులుగా సుధాకర్, శ్రీనివాసులు, కృష్ణవేణి, శ్రీకాంత్, అనంతయ్యలతో పాటు 12 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

మెరుగైన సమాజ నిర్మాణానికే స్వచ్ఛాంధ్ర

• జేసీ కార్తీక్

నెల్లూరు(బారకాసు) : మెరుగైన సమాజ నిర్మాణానికే రాష్ట్ర ప్రభుత్వం 'స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర' కార్యక్రమాన్ని చేపట్టినట్లు జేసీ కార్తీక్ అన్నారు. స్థానిక వెంకటేశ్వరపురం పాలిటెక్నిక్ కాలేజ్ ఆవరణలో జరిగిన 'స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో జేసీ శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, ప్రజలను భాగస్వామ్యం చేస్తోందని తెలిపారు. ఈసారి పర్యావరణ పరిరక్షణ కోసం 'బీట్ ద హీట్' అనే అంశంపై మొక్కలను నాటి సంరక్షించే బాధ్యతను ప్రతిఒక్కరూ చేపట్టాలని సూచించారు. 53, 54 డివిజన్ల కార్పొరేటర్లు దేవరకొండ సుజాత, సఫియా బేగం, ఇంజినీరింగ్ విభాగం ఈఈ రహంతు జానీ, డీఈ రఘురామ్ పాల్గొన్నారు.

⇨ నెల్లూరు(అర్బన్) : నగరంలోని ప్రభుత్వ పెద్దాస్పత్రిలో 'స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి, మెడికల్ కళాశాల ఆవరణలో పరిసరాలను శుభ్రపరిచారు. అనంతరం ఆస్పత్రి ముందు డాక్టర్లు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. మెడికల్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ గోవిందు, పెద్దాస్పత్రి సూపరింటెండెంట్ నరేంద్ర, డిప్యూటీ సూపరింటెండెంట్ మస్తాన్ బాషా, అడ్మినిస్ట్రేషన్ అధికారి కళారాణి, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ కో–ఆర్డినేటర్ మడపర్తి శ్రీనివాసులు, సభ్యులు మొగరాల సురేష్, మల్లికార్జున, ఆబిదా సుల్తాన పాల్గొన్నారు.



మొక్క నాటి మట్టి పోస్తున్న జేసీ కార్తీక్

⇨ స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్రలో భాగంగా సంతపేటలోని జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో హీట్ ద బీట్ కార్యక్రమం నిర్వహించారు. ఆవరణలో చెత్తా చెదారాలను తొలగించి మొక్కలను నాటారు. డీఎంహెచ్‌ఓ డాక్టర్ సుజాత, అడిషనల్ డీఎంహెచ్‌ఓ ఖాదర్‌వలీ, వైద్యులు దయాకర్, యశ్వంత్, డీఎంఓ హుస్సేనమ్మ పాల్గొన్నారు.

⇨ నెల్లూరు(క్రైమ్): జిల్లా పోలీసు కార్యాలయ కూడలిలో 'స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర'లో భాగంగా బీట్ ద హీట్ అంశంపై ఏఎస్పీ సీహెచ్ సౌజన్య పోలీసు అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం చలివేంద్రాన్ని ప్రారంభించడంతో పాటుగా ట్రాఫిక్ పోలీసులకు హ్యాట్స్, కూలింగ్ అద్దాలను అందజేశారు. సౌత్ ట్రాఫిక్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్‌లు వెంకటరెడ్డి, బి.శ్రీనివాసరెడ్డి, ట్రాఫిక్ ఆర్ఎస్సై చంద్రమౌళి పాల్గొన్నారు.

⇨ నెల్లూరు(వీఆర్సీసెంటర్) : స్థానిక డీసీఓ కార్యాలయం వద్ద 'స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర'లో భాగంగా విజయ డెయిరీ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. డీసీఓ గుర్రప్ప, కావలి డివిజనల్ కో–ఆపరేటివ్ ఆఫీసర్ తిరుపాల్‌రెడ్డి, జిల్లా సహకారశాఖ ఆడిట్ అధికారి తిరుపతయ్య పాల్గొన్నారు.

⇨ నెల్లూరు (పొగతోట) : 'స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర'లో భాగంగా జెడ్పీ కార్యాలయ ఆవరణలో చలివేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. అనంతరం అధికారులు, ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. కార్యాలయంలో వాటర్ ట్యాంక్‌ను క్లీన్ చేయడంతో పాటు పరిసరాలను శుభ్రపరిచారు. జెడ్పీ సీఈఓ విద్యారమ, అధికారుల అసోసియేషన్ నాయకులు లక్కాకుల పెంచలయ్య, భీమ్‌రెడ్డి పాల్గొన్నారు.

⇨ నెల్లూరురూరల్ : 'స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర'లో భాగంగా కలెక్టరేట్‌లో ఇన్‌చార్జి డీఆర్వో నాగసంతోష్ అనూష ఆధ్వర్యంలో పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏఓ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలి

నెల్లూరు(వీఆర్సీసెంటర్) : నగరంలో అవసరమైన చోట అదనపు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని ఎస్పీడీసీఎల్ జిల్లా సర్కిల్ ఎస్‌ఈ విజయన్ ఆదేశించారు. నగరంలోని విద్యుత్ భవన్‌లో టౌన్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని ఆయన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల దిమ్మెలపై ఫ్యూజ్ ఆఫ్ కాల్ నంబర్, సంబంధిత లైన్‌మెన్ నంబర్లను రాయించాలన్నారు. ఈఈ శ్రీధర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి, అకౌంట్స్ ఆఫీసర్ విజిత, డీఈఈ అశోక్ పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట) : నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో క్రీడా శిక్షణా శిబిరంలో పాల్గొన్న క్రీడాకారులకు వివేకానంద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం పౌష్టికాహారాన్ని అందజేశారు. బెజవాడ సుందరరామిరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు సునీల్‌రెడ్డి సౌజన్యంతో కార్యక్రమాన్ని చేపట్టారు. వాకర్స్ ఇంటర్నేషనల్ –203 గవర్నర్ శివరాం ప్రసాద్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఆర్కే యతిరాజ్, వివేకానంద వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు మేకల నరేంద్రరెడ్డి, అధ్యక్షుడు చింతల అమరేందర్‌రెడ్డి, సెక్రటరీ పొన్నం రవిచంద్ర పాల్గొన్నారు.

పార్టీ బలోపేతమే లక్ష్యం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట) : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని సిటీ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. కపాడిపాళెంలో వైఎస్సార్‌సీపీ ఆత్మీయ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా 51వ డివిజన్ ఇన్‌చార్జిగా అరవ సందీప్‌ను, కో–ఆర్డినేటర్‌గా ప్రసాద్‌ను, ఉపాధ్యక్షులుగా కాయల వరప్రసాద్‌ను పర్వతరెడ్డి ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 11 నెలల్లోనే భారీ ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందన్నారు. ప్రజలు జగనన్న పాలనను కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్పొరేటర్లు వేలూరు ఉమా మహేష్, నీలి రాఘవరావు, జయలక్ష్మి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మజ్జిగ జయకృష్ణారెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మున్వర్, మాజీ ఏఎంసీ చైర్మన్ పెర్నెటి కోటేశ్వరరెడ్డి, 52, 11 డివిజన్ల ఇన్‌చార్జీలు మహబూబ్‌బాషా, మహేష్ యాదవ్, జంగం కార్పొరేషన్ మాజీ చైర్‌పర్సన్ వావిలేటి ప్రసన్న, పార్టీ యువజన విభాగం నాయకుడు చిదేళ్ల కిషన్, స్థానిక నాయకులు సరిత, ప్రమీల, వరప్రసాద్, యస్దాని, సౌరి, ఖాదర్, అలీమ్, రఘు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి

జిల్లాలో 34 వేల కంపోస్టు పిట్లు

నెల్లూరు (పొగతోట): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు జిల్లా వ్యాప్తంగా 34 వేల కంపోస్టు పిట్లను నిర్మించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని డ్వామా పీడీ గంగాభవాని మండల అధికారులను ఆదేశించారు. శనివారం డ్వామా కార్యాలయం నుంచి ఆమె టెలీ కాన్ఫరెన్స్‌లో పీడీ మాట్లాడారు. కంపోస్టు పిట్లు వల్ల ఇంట్లోని చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా కంపోస్టు పిట్లలో వేయడం ద్వారా కొన్ని రోజులకు చెత్త నుంచి ఎరువు తయారవుతుందన్నారు. వాటిల్లో ఇంటికి అవసరమైన కూరగాయల మొక్కలను నాటుకుని ఉపయోగించుకోవచ్చన్నారు. జిల్లాలోని అన్ని పంచాయతీల్లో డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరిచేందుకు చర్యలు చేపట్టామన్నారు. డ్రైన్‌లు లేని ప్రతి ఇంటికి ఉపాధి హామీ నిధులతో సోప్‌పిట్లు, కంపోస్టు పిట్లను నిర్మించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఉపాధి హామీ పనులకు హాజరయ్యే శ్రామికుల సంఖ్యను లక్షకు పైగా పెంచేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఉపాధి పనుల కల్పనలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

రూఫ్ టాప్ గార్డెన్ సందర్శన

నెల్లూరు(బారకాసు) : నగరంలోని పొదలకూరు రోడ్డు లేక్‌వ్యూ కాలనీలో ప్రైవేటు ఉపాధ్యాయిని నీరజ ఇంటిని కలెక్టర్ ఆనంద్ శనివారం సందర్శించారు. ఇంటి వరండాలో, మిద్దెపై కూరగాయలు, పండ్లు, పూలు మొదలైన మొక్కలను పరిశీలించి నీరజ కుటుంబసభ్యులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

కియా నూతన కారు ఆవిష్కరణ



నెల్లూరు (టౌన్) : స్థానిక హైవేలోని హోషి ఆటో ప్రైవేటు లిమిటెడ్ కియా కారు షోరూమ్‌లో శనివారం కియా కారెన్స్ క్లావిస్ కారును శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ జగన్నాథరెడ్డి మాట్లాడుతూ ఈ కారులో హై సేఫ్టీ ప్యాకేజీ స్టాండర్డ్, బెస్ట్ ఇన్ సెగ్మెంట్ 16.62 డ్యూయల్ పానోరమిక్ డిస్‌ప్లే పానెల్, సన్‌రూఫ్, బోస్ ప్రీమియం సౌండ్ సిస్టమ్ విత్ 8 స్పీకర్స్ తదితర సౌకర్యాలు ఉన్నాయన్నారు. కారు బుకింగ్ కోసం 86888 29718 నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. షోరూమ్ డైరెక్టర్లు నిరంజన్, భారతి, హోషిమారెడ్డి పాల్గొన్నారు.

ఈఓ పరిశీలన

నెల్లూరు(బృందావనం) : రాజరాజేశ్వరి దేవస్థానంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ఈఓ కోవూరు జనార్దన్‌రెడ్డి శనివారం పరిశీలించారు. నూతన ధ్వజస్తంభం ఏర్పాటు కోసం పాత ధ్వజస్తంభాన్ని తొలగింపును పర్యవేక్షించారు.

ప్రజలను చైతన్యపరచాలి

నెల్లూరు(అర్బన్) : బీపీ వల్ల కలిగే దుష్ప్రభావాలను ప్రజలకు వివరించి తగిన జాగ్రత్తలు తీసుకునేలా చైతన్య పరచాలని పీహెచ్‌పీ అసోసియేషన్ నాయకులకు ప్రజారోగ్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎమ్వీ రమణయ్య సూచించారు. ప్రపంచ బీపీ దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రజావైద్యశాలలో అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 30 ఏళ్లు నిండిన వారు బీపీని తరచూ చెక్ చేయించుకోవాలన్నారు. అనంతరం ఆయన్ను సన్మానించారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్, నాయకులు శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, వీరయ్య, రామదాసు, ఖాజావలీ, రాఘవులు పాల్గొన్నారు.

20న జిల్లాస్థాయి చెస్ ఎంపికలు

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట) : ఈనెల 20న జిల్లాస్థాయి అండర్–11 చెస్ చాంపియన్‌షిప్ పోటీలు, ఎంపికలను నిర్వహిస్తున్నట్లు రాయ్‌చెస్ అకాడమీ వారు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని పొగతోటలో రాయ్‌చెస్ అకాడమీలో జరిగే చాంపియన్‌షిప్, ఎంపికల్లో పాల్గొనదలచినవారు 2014 తర్వాత జన్మించిన వారై ఉండాలన్నారు. ఆసక్తి గల వారు ఈనెల 19వ తేదీలోపు నిర్వాహకుల 96033 45326కు ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

హైపర్ టెన్షన్‌పై అవగాహన అవసరం

నెల్లూరు(బృందావనం) : హైపర్ టెన్షన్‌పై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకుని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని న్యూరాలజిస్ట్ బిందుమేనన్ తెలిపారు. ప్రపంచ హైపర్ టెన్షన్ డే సందర్భంగా పురమందిరం ప్రాంగణంలోని ఏసీహాల్లో డాక్టర్ బిందుమేనన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లయన్స్‌క్లబ్ నెల్లూరు ప్రతిభ, వీఆర్సీ లాఫింగ్ క్లబ్, వీఆర్సీ వాకర్స్ అసోసియేషన్‌ల సౌజన్యంతో మెడికల్ క్యాంప్, బ్రెయిన్‌స్ట్రోక్ నివారణపై అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రెయిన్‌స్ట్రోక్‌ను నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అనంతరం పలువురికి వైద్యపరీక్షలు నిర్వహించారు. నిర్వాహకులు ఎం.గౌతమ్, రియాజ్‌అహ్మద్, సీహెచ్.లక్ష్మీనారాయణ, రూపేష్, శ్రీధర్, బి.సుబ్బారెడ్డి, నన్నేసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ బిందుమేనన్

రెవెన్యూ వసూళ్లపై దృష్టి సారించండి

నెల్లూరు(బారకాసు) : నగరంలో రెవెన్యూ వసూళ్లపై పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని కమిషనర్ వైఓ నందన్ అధికారులకు సూచించారు. రెవెన్యూ విభాగం అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని కమిషనర్ తన చాంబర్‌లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాలను అడ్మిన్ కార్యదర్శుల ద్వారా పూర్తి చేయించాలని, వారి దైనందిన పురోగతిపై ప్రతిరోజూ పర్యవేక్షించాలని ఆదేశించారు. లక్ష్యాలను వంద శాతం సాధించాలన్నారు. డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ అధికారులు సమద్, శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు శరత్, శ్రావణ్, లోకనాథం, కార్తీక్‌రెడ్డి, సందీప్ పాల్గొన్నారు.



⇨ నగరంలో సీసీరోడ్ల నిర్మాణానికి సంబంధించిన నాణ్యతను కమిషనర్ నందన్ శనివారం తనిఖీ చేశారు. స్థానిక మాగుంట లేఅవుట్, కింగ్స్ కోర్ట్ ప్రాంతంలోని క్వాలిటీ చెకింగ్ కంట్రోల్ సంస్థ కార్యాలయంలో నగరవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి సేకరించిన శాంపిల్ నమూనాలను ల్యాబ్‌లోని క్వాలిటీ కంట్రోల్ చెకింగ్ విభాగంలో వివిధ పరీక్షల ద్వారా కమిషనర్ ప్రత్యక్షంగా పరిశీలించి సీసీరోడ్ల నిర్మాణ నాణ్యతపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈఈ శేషగిరిరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ అధికారుల నుంచి నగదు రికవరీ

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): ఎస్సీ కార్పొరేషనలో గతంలో పని చేసిన ఈఓ, ఈడీ, ఏఈఓ, ఇద్దరు జూనియర్ అసిస్టెంట్ల నుంచి నగదు రికవరీకి సర్వం సిద్ధమైనట్లు తెలుస్తోంది. రెండేళ్లుగా అక్రమ పదోన్నతులు పొందారని, అందుకు సంబంధించి అక్రమ వేతనాలు, సక్రమం కాని చెల్లింపులు రూ.17 లక్షలకు పైగా దుర్వినియోగమైనట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ అక్రమాలపై లోకాయుక్తలో జరిగిన విచారణలో జిల్లా కో–ఆపరేటివ్ అధికారి వాస్తవ నివేదిక ఇచ్చినట్లు సమాచారం. దీంతో కలెక్టర్ అక్రమంగా ఉద్యోగాలు పొందిన వారిని వెనక్కి పంపించాలని, ఆ సొమ్మును రికవరీ చేయాలని, అప్పటి ఈడీ, ఈఓ తదితర అధికారులపై చర్యలు తీసుకోవాలని సిఫారసు చేశారు. సాంఘిక సంక్షేమ శాఖలో అనర్హతతో స్టడీ లీవ్ పొందిన ఒక వార్డెన్, అక్రమ ప్రతిపాదనలు పంపిన ఒక సీనియర్ అసిస్టెంట్, సూపరింటెండెంట్‌పై చర్యలకు కలెక్టర్ ఆదేశించినట్లు విశ్వసనీయ సమాచారం.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నెల్లూరు సిటీ: రూరల్ నియోజకవర్గంలోని 20వ డివిజన్ కావేరి అవెన్యూలో రూ.33 లక్షలతో సీసీరోడ్లు, సీసీ డ్రెయిన్ పనులకు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 రోజుల్లో డ్రెయిన్ను పూర్తి చేయాలని ఆదేశించారు.